కడప-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
శుక్రవారం 24 అక్టోబర్ 2025

## శాశ్వత పరిష్కారం చూపే దిశగా ప్రభుత్వం చర్యలు

**చిన్నమండెం అక్టోబర్ 23 ప్రభాత వార్త:**

గురువారం మండలంలోని బోరెడ్డిగారిపల్లి గ్రామంలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజలు అధికారుల నుంచి వినతిపత్రాలు స్వీకరించి సమస్యల పరిష్కారానికి తక్షణమే పలువురు అధికారులను ఆదేశించారు. పలు సమస్యలకు ప్రత్యక్షంగా పరిష్కారాన్ని అందించిన మంత్రి ప్రజల్లో విశేష విశ్వాసాన్ని నెలకొల్పారు. ప్రజలకు దగ్గరగా ఉంటూ పరిష్కారమే ప్రధానంగా ప్రతి సమస్యకు తక్షణ స్పందన, పరిష్కారమే లక్ష్యం చేయడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.



## రాష్ట్రస్థాయి కళా ఉత్సవ్ పోటీలలో కడప విద్యార్థులు

**రాయచోటి అక్టోబర్ 23 ప్రభాతవార్త**



విజయవాడలోని మురళి రిసార్ట్స్ నందు గురువారం నుండి రెండు రోజులపాటు నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి కళా ఉత్సవ్ 2025 పోటీలలో ఉమ్మడి కడప జిల్లా విద్యార్థులు పాల్గొన్నారని కళా ఉత్సవ్ జిల్లా నోడల్ ఆఫీసర్ మడితాటి నరసింహారెడ్డి తెలిపారు. రాష్ట్ర స్థాయిలో నిర్వహిస్తున్న ఈ కళా ఉత్సవ్ పోటీలకు ఎస్సీఆర్టీ డైరెక్టర్ వెంకటకృష్ణారెడ్డి అధ్యక్షత వహించగా పాఠశాల విద్యాశాఖ కమిషనర్ విజయరామరాజు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారన్నారు. విద్యార్థులలో సృజనాత్మకత, కళాత్మక నైపుణ్యాలను పెంపొందించడం, కళల ద్వారా తమ ప్రతిభను ప్రదర్శించేందుకు విద్యార్థులకు వేదికను అందించడం, ప్రాంతీయ స్థాయిలో కళలను ప్రోత్సహించడం వంటి లక్ష్యాలతో కళా ఉత్సవ్ 2025 రాష్ట్ర స్థాయి పోటీలు నిర్వహిస్తున్నట్లు ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. గాత్ర, వాద్య సంగీతం, నృత్యం, నాటకం, దృశ్యకళలు, కథాకథనం పోటీల్లో ఉమ్మడి కడప జిల్లా నుంచి 23 మంది విద్యార్థులు ఈ పోటీలలో పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శిస్తున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్కార్ట్ ఉపాధ్యాయులు భ్రమరాంబ ఎబినేజర్ తదితరులు పాల్గొన్నారు.

# భక్తుని చెంతకు భగవంతుడు

### అన్నమయ్య థీమ్ పార్కులో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం... ఈనెల 31 నుంచి ఆలయ ప్రతిష్ఠ మహోత్సవాలు

**రాజంపేట,అక్టోబర్ 23 ప్రభాతవార్త**

పద కవితా పితామహుడు తాళ్లపాక అన్నమాచార్యుని థీమ్ పార్కులోనే తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయనిర్మానాన్ని పూర్తి చేసింది. రాజంపేట మండలం బోయినపల్లి లో జాతీయ రహదారి పక్కనే అన్నమయ్య 108 అడుగుల విగ్రహం ఉంది. విగ్రహం ఏర్పాటు సమయంలోనే వెంకటేశ్వర స్వామి ఆలయం నిర్మించాలని నాడు ప్రతిపాదన కూడా ఉండేది .అయితే కొన్ని కారణాలతో అప్పుడు కార్య రూపం దాల్చలేదు. రెండేళ్ల క్రితం ఆల నిర్మాణం పనులు ప్రారంభించి ఆరు నెలల క్రితం పూర్తి చేశారు. నిర్మాణం పూర్తయినా ఆలయ ప్రతిష్ట నిర్వహించలేదు .ఈ నేపథ్యంలో టిటిడి నూతన పాలవర్గం ఏర్పడిన తర్వాత చైర్మన్ బిఆర్ నాయుడు స్పందించి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రతిష్ట మహోత్సవాలు నిర్వహించాలని ఆదేశించారు. ఈ మేరకు గురువారం ప్రతిష్టకు సంబంధించిన పనులు ప్రారంభమయ్యాయి. హోమం ఏర్పాటుకు పనులను ప్రారంభించారు. ఈనెల 31 నుంచి వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రతిష్ట మహోత్సవాలు ప్రారంభమవుతాయి. ఈ సందర్భంగా 31వ తేదీ సాయంకాలం యజమాన సంకల్పం, విశ్వక్సేన ఆరాధనము, యాగ సంకల్పం, రక్షా బంధనము, వాస్తు హోమం, పంచగవ్య ప్రోక్షణం, మృత్యంగ్రహణం, అంకురార్పణం చేపడుతారు. నవంబర్ 1వ తేదీన ఉదయం భగవత్పుణ్యాహం, మానోన్మాన శాంతి హోమం, మహాకుంభరాధానం, ద్వాదశాక్షర, అష్టాక్షర, షడక్షర, విష్ణుగాయత్రీ పంచసూక్తపూర్వక మూర్తి హోమం, వేద, ప్రబంధాధి పారాయణములు, పూర్ణాహుతి, శాత్తుమొర, తీర్థగోష్ఠి చేపడుతారు. సాయంత్రం మూర్తి హోమం, వేద, ప్రబంధ, విష్ణు సహస్రనామ పారాయణములు, జలాధివాసనము, పూర్ణాహుతి, బలి శాత్తుమొర నిర్వహిస్తారు.నవంబర్ 2వ తేదీ ఉదయం భగవత్పుణ్యాహం, విమానగోపుర, ధ్వజ ప్రసాదములకు ఛాయాధివాసం, కర్మాంగస్నపనము, నేత్రోన్మిలనం, మూర్తి హోమం, వేదాది పారాయణములు, పూర్ణాహుతి, మహార్నివేదన, శాత్తుమొర, సాయంత్రం చతు:స్థానార్చన, శయ్యాదివాసం, జీవాధి తత్వన్యాస హోమం, పంచసూక్త హోమం, పూర్ణాహుతి, గోష్ఠి చేపడుతారు.నవంబర్ 3వ తేదీన ఉదయం వైదిక కార్యక్రమాల అనంతరం ఉదయం 9 గంటలకు మహా పూర్ణాహుతి, మహా కుంభప్రోక్షణ, ప్రాణ ప్రతిష్ట అనంతరం ధ్వజారోహణం, మహార్నివేదన, మహా మంగళహారతి తదితర వైదిక కార్యక్రమాలు చేపడుతారు. సాయంత్రం 6 గంటలకు శ్రీనివాస కల్యాణోత్సవం, ప్రాకారోత్సవం, ధ్వజావరోహణంతో ప్రతిష్ట కుంబాభిషేక సంప్రోక్షణతో ఆలయ ప్రతిష్ట మహోత్సవాలు ముగుస్తాయి.



అన్నమయ్య థీమ్ పార్క్ ముందు నిర్మించిన శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం

## జిల్లాస్థాయి యువజన సాంస్కృతిక పోటీలు

**ఎడ్యుకేషన్ అక్టోబర్ 23 ప్రభాతవార్త :**

2025-26నకు జాతీయ యువజన దినోత్సవం పురస్కరించుకొని జిల్లాస్థాయి యువజన సాంస్కృతిక పోటీలను స్థానిక రిమ్స్ రోడ్‌లోని స్పిరిట్ డిగ్రీ కాలేజ్ నందు అక్టోబర్ 24 శుక్రవారం ఉదయం 10 గంటలకు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో 1.ఫోక్ డాన్స్ (గ్రూప్) 2.ఫోక్ సాంగ్ (గ్రూప్)3.స్టోరీ రైటింగ్ 4.పెయింటింగ్ 5.పోయెట్రీ 6.డిక్లమేషన్ 7.సైన్స్ మేళా వంటి వివిధ పోటీలు నిర్వహించి బహుమతుల ప్రధానం చేయనున్నారు. ఇందులో ఎంపికైన అభ్యర్థులను రాష్ట్ర, జాతీయస్థాయికి పంపనున్నామని స్టెప్ సీఈవో జోయల్ విజయ్ కుమార్ తెలిపారు.

## కూటమి ప్రభుత్వాన్ని ఎదుర్కోలేక జగన్ కుట్రలు

### తాడేపల్లి ప్యాలెస్‌లోనే కల్తీ మద్యం ఫార్ములా సిద్ధం


విలేకరులతో మాట్లాడుతున్న జగన్మోహన్ రాజు

**రాజంపేట,అక్టోబర్ 23 ప్రభాతవార్త**

కూటమి ప్రభుత్వాన్ని ఎదుర్కోలేక జగన్ కుట్రలు పండుతున్నారని,నకిలీ మద్యంకి బ్రాండ్ అంబాసిడర్ జగన్మోహన్ రెడ్డి అని టిడిపి అసెంబ్లీ ఇన్చార్జ్ జగన్ మోహన్ రాజు ధ్వజమెత్తారు. తన కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూవైసీపీ హయాంలో నకిలీ మద్యం లో పాత్ర ఉన్న నాయకులకు సిగ్గు లేకుండా ఎమ్మెల్యే టిక్కెట్లు ఇచ్చారనీ విమర్శించారు. లిక్కర్ మాఫియా కేసులలో ఇరుకున్న వైసీపీ తప్పించులేక ప్రభుత్వం పై కుట్రలు చేస్తున్నారనీ మండిపడ్డారు. మిథున్ రెడ్డి బెయిల్ పై వచ్చిన వెంటనే ఈ కుట్ర బయటపెట్టారు అంటే అర్థం చేసుకోవచ్చన్నారు. వైసీపీ డైరెక్షన్ లో నే ములకల్ చెరువు ,ఇబ్రహీం పట్నం నకిలీ మద్యం అంశం వెలుగు చూసిందన్నారు.నిందితుడు జనార్దన్ రావు ఆఫ్రికా వెళ్ళే ముందు జోగి రమేష్ ను ఎందుకు కలిశారని ప్రశ్నించారు.జగన్ ,జోగి రమేష్ కుట్రల్లో భాగంగానే జనార్దన్ రావు పని చేశారనీ అన్నారు.వైసీపీ హయాంలో 30 వేల మంది కల్తీ మద్యానికి బలయ్యారనీ పేర్కొన్నారు. అటు జగన్ రెడ్డి,ఇటు పెద్దిరెడ్డి కుటుంబాలే నకిలీ మద్యం కు కేంద్ర బిందువులన్నారు.ఆఫ్రికా కల్తీ మద్యం ఆంధ్రా లో ప్రవేశ పెట్టిన ఘనత జగన్ దే అన్నారు.వై ఎస్ అనిల్ రెడ్డి,వై ఎస్ సునీల్ రెడ్డి లు జగన్ బినామీలుగా నకిలీ మద్యం వ్యాపారులనీ పేర్కొన్నారు.తప్పు చేస్తే ఎంతటి వారు అయినా చర్యలు తీసుకునే దమ్ము మా ప్రభుత్వానికి ఉందన్నారు. వైసీపీ హోదాలో కల్తీ మద్యంలో ఒక్కరి పై అయినా చర్యలు తీసుకున్నారా అని ప్రశ్నించారు. వాస్తవాలను బయటికి తీసేందుకు సిట్ వేశామన్నారు.కల్తీ మద్యం గుర్తించేందుకు ఏపీ ఎక్సైజ్ సురక్ష యాప్ అందుబాటులో ఉందన్నారు. జగన్ కల్తీ మద్యం,కల్తీ నాయకులు,కల్తీ ఆరోపణలతో రాబోయే ఎన్నికలలో కనపడకుండా పోతారన్నారు. అనంతరం రాజంపేట వైన్ షాపులో సురక్ష యాప్ చమర్తి తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో రాజంపేట మార్కెట్ యార్డ్ చైర్మన్ గన్నే సుబ్బ నరసయ్య నాయుడు, రాజంపేట టిడిపి మండల అధ్యక్షులు మేడికొండు రవి కుమార్ నాయుడు, దగ్గుపాటి సుబ్రహ్మణ్యం నాయుడు, గీతాంజలి విద్యాసంస్థల రమణ, లీగల్ సెల్ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, దొంతం శివ, సుబ్బరాజు, కళాధర్, పలువురు టిడిపి ముఖ్య నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## నిరంతరం ప్రజల మధ్యలో మంత్రి మండిపల్లి



**రాయచోటి అక్టోబర్ 23 ప్రభాతవార్త**

మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గురువారం పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో ప్రజా దర్బార్ కార్యక్రమంతో నిరంతరం ప్రజల మధ్యలో ఉండి వారి సమస్యల పరిష్కారం కోసంప్రజల సమస్యలు, అభ్యర్థనలు, వినతులు స్వయంగా విని తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు అందుబాటులో ఉండి, సమస్యల పరిష్కారం కోసం కృషి చేయడం తమ ప్రధాన లక్ష్యమని మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా మంత్రిని పలువురిని కలిసి తమ సమస్యలను వివరించగా, వాటిని పరిష్కరించేందుకు మంత్రి హామీ ఇచ్చారు.

### భారీ వర్షాల నేపథ్యంలో..

## అధికారులు అప్రమత్తంగా ఉండాలి

**టెలికాన్ఫిరెన్స్ ద్వారా క్షేత్రస్థాయి అధికారులను ఆదేశించిన జిల్లా ఇంచార్జి కలెక్టర్ అదితి సింగ్..**

**జిల్లా కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్ : 08562 246344 ఏర్పాటు..**

**కడప, అక్టోబర్ 23, ప్రభాతవార్త :**



రాష్ట్ర వ్యాప్తంగా తుఫాన్ నేపథ్యంలో జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని అన్ని శాఖల అధికారులను.. జిల్లా ఇంచార్జి కలెక్టర్ అదితి సింగ్ ఆదేశించారు. భారీ వర్షాల నేపథ్యంలో జిల్లాలో పరిస్థితులపై.. జిల్లా ఇంచార్జి కలెక్టర్ అదితి సింగ్ జిల్లా స్థాయి, క్షేత్ర స్థాయి అధికారులతో గురువారం టెలి కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లాలో ఎటువంటి ప్రాణ నష్టం, ఆస్తి నష్టం, పంట నష్టం జరగకుండా ఉండేందుకు తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జి కలెక్టర్ మాట్లాడుతూ.. మండలాల వారీగా చెరువు కట్టలు, కాలువ గత్తుల పరిరక్షణపై దృష్టి పెట్టాలని, వాగులు, వంకలు, కుంటల వద్ద అప్రమత్తంగా ఉండాలని ఇరిగేషన్, రెవెన్యూ అధికారులను ఆదేశించారు. జిల్లా అధికారులు మొదలు నియోజకవర్గ, మండల, సచివాలయ, గ్రామ స్థాయి వరకు ప్రతి అధికారి సిబ్బంది వారి వారి ప్రధాన కార్యస్థానాలలో అందు బాటులో ఉండాలని ఆదేశించారు. వ్యవసాయ, ఉద్యానవన పంటల సాగు చేసే రైతులను అప్రమత్తం చేయాలని పంట నష్టం జరగకుండా తీసుకోవాల్సిన చర్యలపై దృష్టి రైతులను అప్రమత్తం చేయాలని వ్యవసాయ ఉద్యానవన శాఖ అధికారులను ఆదేశించారు. ఎక్కడా పాడి సంరక్షణకు, పశు నష్టం జరగకుండా పశు సంవర్ధక సహాయకులు బాధ్యత వహించాలని పశుసంవర్ధక శాఖ అధికారిని ఆదేశించారు. విద్యుత్ శాఖ అధికారులు వర్షాల కారణంగా విద్యుత్ అంతరాయం అయితే.. వెంటనే దానిని పునరుద్ధరించేలా అధికారులు అప్రమత్తంగా ఉండాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. విపత్తు సమయంలో ప్రతి ఒక్క అధికారి, సిబ్బంది మరింత బాధ్యతతో వారి విధులను నిర్వర్తించాలన్నారు. వైద్య ఆరోగ్యశాఖకు సంబంధించి జిల్లాలోని అన్ని ఏరియా ఆసుపత్రులు, పీహెచ్ సిలలో సకాలంలో డాక్టర్లు అత్యవసర వైద్య సేవలు అందించేందుకు అందుబాటులో ఉండాలని అవసరమైన మందులను అందుబాటులో ఉండాలని.. జిల్లా వైద్య ఆరోగ్య శాఖా అధికారులను ఆదేశించారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ లో అత్యవసర సహాయ సమాచార నిమిత్తం 08562 246344 కంట్రోల్ రూమ్ ను కూడా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఏదైనా అవాంఛనీయ సంఘటనలు ఎదురైతే పైన తెలిపిన జిల్లా కంట్రోల్ రూమ్ నంబర్ లేదా ఆయా మండలాల తహసీల్దార్ కార్యాలయానికి కానీ ఫోన్ ద్వారా తెలియజేయాలని జిల్లా ఇంచార్జి కలెక్టర్ సూచించారు.

## ప్రజలు 11 సీట్లు ఇచ్చినా జగన్‌కు బుద్ధి రాలేదు

### బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమేష్ ధ్వజం

**రాజంపేట,అక్టోబర్ 23 ప్రభాతవార్త**

వైసిపి చెత్త పరిపాలన చూసి ప్రజలు 11 సీట్లు ఇచ్చినా ఆ పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డికి బుద్ధి రాలేదని, రాష్ట్రంలో డైవర్షన్ పాలిటిక్స్ తో ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు ప్రయత్నిస్తున్నారని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగోతు రమేష్ నాయుడు ధ్వజమెత్తారు. జగన్ వ్యాఖ్యలపై ఒక ప్రకటనలో ఆయన మండిపడ్డారు. జగన్ రాజకీయ చరిత్ర కడప జిల్లా ప్రజలకు, రాష్ట్ర ప్రజలకు అందరికీ తెలుసు అన్నారు.సారాయి తో వ్యాపారం చేసిన చరిత్ర జగన్ ది అని విరుచుకుపడ్డారు.ఎర్రచందనాన్ని విదేశాలకు తరలించిన కుటుంబం వారిదని ఆరోపించారు. ఏ రోజు రాజకీయాలు సొంత డబ్బులతో చేయలేదు అక్రమార్జనతోనే చేశారనీ విమర్శించారు.కల్తీ మద్యం తో 30 వేల మందికి చావుకు జగన్ కారణమని మండిపడ్డారు. జగన్ కు ఆ కుటుంబాల పాపం తగిలి 11 సీట్లు వచ్చాయని, అయినా ఇంకా మార్పు రాలేదని విచారం వ్యక్తం చేశారు. విశాఖ కు గూగుల్ వస్తే ప్రపంచం చర్చించుకుంటుందని గుర్తు చేశారు. ఎపిలో అభివృద్ధిని చూడలేక జగన్ డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని ధ్వజమెత్తారు.కూటమి ప్రభుత్వం పై విషప్రచారం చేస్తున్నారనీ అన్నారు.నకిలీ మాటలు చెప్పి జగన్ లబ్ది పొందారనీ,జగన్ ఎప్పుడూ నిజాయితీ తో కూడిన రాజకీయాలు చేయలేదని పేర్కొన్నారు. సీఎంగా చీకటి జీవో లు ఇచ్చి పాలనను నాశనం చేసిన దుర్మార్గుడు అన్నారు. చంద్రబాబు మోసపోయి పెద్దిరెడ్డి కి సంబంధించిన జయచంద్రారెడ్డికి తంబళ్లపల్లె సీటు ఇచ్చారని తెలిపారు. జయచంద్రారెడ్డి పెద్దిరెడ్డి మనిషని క్యాడర్ అంతా చెప్పిందనీ గుర్తు చేశారు.వైసిపి చేసిన పాపాలు రోజుకొకటి వస్తూ ఉన్నాయని పేర్కొన్నారు.కల్తీ మద్యం కేసులో వైసీపీ నేత జోగి రమేష్ ఉన్నారని జగన్ డైవర్షన్ చేస్తున్నారని రమేష్ నాయుడు విమర్శించారు.

## ప్రజా ఆరోగ్యం హక్కుగా వుండాలి

**పులివెందుల, అక్టోబర్ 23, ప్రభాత వార్త :**

ప్రైవేటీకరణతో సామాన్యుడిపై కూటమి ప్రభుత్వం ఆర్థిక భారం పెడుతోందని ,ప్రజా ఆరోగ్యం హక్కుగా వుండాలి అని ,వైసీపీ ఆధ్వర్యంలో ప్రైవేటికరణను అడ్డుకుంటా మని వైయస్ అర్ కడప జిల్లా ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి అన్నారు. గురువారం స్థానిక వైసీపీ క్యాంప్ కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, కడప పార్లమెంట్ సభ్యులు వైయస్ అవినాష్ రెడ్డి ఆధ్వర్యంలో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ సమావేశంలో రాష్ట్ర సెక్రటరీ వజ్ర భాస్కర్ రెడ్డి వైయస్ మనోహర్ రెడ్డి ,వైయస్ మధుసూదన్ రెడ్డి,దుస్యంత్ రెడ్డి పలువురు ప్రజా ప్రతినిధుల పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యం వ్యాపారం కాకుండా హక్కుగా ఉండాలనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమం నిర్వహించబడింది అని ప్రభుత్వ మెడికల్ కాలేజీలు సామాన్య విద్యార్థులకు తక్కువ ఖర్చుతో ఉన్నతమైన వైద్య విద్యను అందిస్తూ, ప్రజలకు అందుబాటులో ఉన్న వైద్య సేవలను కూడా కల్పిస్తాయనీ ప్రభుత్వం నడిపే కాలేజీల్లో విద్యార్థులు రోగులతో నేరుగా పనిచేసే అవకాశాలు ఎక్కువగా లభిస్తాయనీ దాంతో ప్రజాసేవా ధోరణి పెరుగుతుందనీ కానీ ప్రభుత్వం నిర్వహిస్తున్న మెడికల్ కాలేజీలను ప్రైవేటు సంస్థలకు అప్పగించడం అంటే విద్యను లాభాల వ్యాపారంగా మార్చడమే అన్నారు. ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ పాలనలో కొన్ని ప్రభుత్వ మెడికల్ కాలేజీలను అపోలో వంటి ప్రైవేటు సంస్థలకు అప్పగించగా, వారు ప్రజలకు ఎటువంటి రాయితీలు ఇవ్వకుండా పూర్తి స్థాయిలో ఫీజులు, ఛార్జీలు వసూలు చేస్తున్నారు అని ప్రజా ప్రయోజనాలకన్నా పక్కన పెట్టీ లాభార్జనకే ప్రాధాన్యత ఇస్తారని దీనితో సామాన్య ప్రజలు భారీ ఆర్థిక భారాన్ని ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు.ప్రైవేటీకరణ వల్ల వైద్య విద్య ఖరీదైన వస్తువుగా మారుతుందనీ, పేద, మధ్యతరగతి విద్యార్థులు వైద్య విద్య చదవాలనే కలను నెరవేర్చుకోలేరన్నారు. ప్రభుత్వ వైద్య వ్యవస్థ బలహీనమవుతుందనీ వైద్య సేవలపై నమ్మకం తగ్గిపోతుందనీ అన్నారు. ప్రజలందరూ ప్రభుత్వ వైద్య వ్యవస్థను కాపాడేందుకు ముందుకు రావాలి అని పిలుపునిచ్చారు. ప్రజలందరూ కోటి సంతకాల కార్యక్రమంలో భాగస్వాములు కావాలి అని ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటు పరంపరకు లొంగకుండా కాపాడుకుందా మని అందరం కలిసికట్టుగా పోరాడుదాం అని ఆయన పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో కార్యకర్తలనుద్దేశించి ప్రసంగిస్తున్న ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి

### కడప రేణిగుంట జాతీయ రహదారి విస్తరణ పనులకు

# మోక్షం ఎప్పుడో?..

**వేంపల్లె :అక్టోబర్ :23(ప్రభాత వార్త)**



కడప రాజంపేట కోడూరు రేణిగుంట జాతీయ రహదారి విస్తరణ పనులను త్వరగా ప్రారంభించాలని రాజ్యసభ మాజీ సభ్యులు ,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు. గురువారం వేంపల్లె లో మీడియా సమావేశంలో మాట్లాడుతూ మూడు సంవత్సరాల కిందట కేంద్ర ప్రభుత్వం కడప, రాజంపేట, కోడూరు ,రేణిగుంట జాతీయ రహదారి విస్తరణ పనులను 122 కిలోమీటర్ల పొడవుతో ,నాలుగు వరుసల రోడ్డుగా, 3232 కోట్ల రూపాయలతో మంజూరు చేసిందన్నారు. 2023 అక్టోబర్ మాసంలో టెండర్లు వేయగా లక్ష్మీ ఇన్ఫ్రా సంస్థ టెండర్ దక్కించుకున్న దన్నారు. కడప నుంచి చిన్న ఒరంపాడువరకు 64 కిలోమీటర్ల మొదటి ప్యాకేజీగా, చిన్న ఒరంపాడు నుంచి రేణిగుంట వరకు 58 కిలోమీటర్ల రెండవ ప్యాకేజీగా టెండర్లు పిలువగా రెండు టెండర్లను కూడా లక్ష్మీ ఇన్ఫ్రా సంస్థ దక్కించుకుంది. టెండర్లు అయిపోయి రెండు సంవత్సరాలు దాటిన ఇప్పటివరకు పనులు ప్రారంభం కాకపోవడం శోచనీయం. చెన్నై ,ముంబై మహా నగరాలను కలుపుతూ ఈ నేషనల్ హైవే సాగుతుంది .నిరంతరము రద్దీగా ఉంటుంది .తరచూ ప్రమాదాలు సంభవిస్తూ ఉంటాయి. విస్తరణ పనులు త్వరగా పూర్తి చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది. ఇప్పటికే చాలా ఆలస్యమైంది .ఇక ఏ మాత్రం ఆలస్యం చేయకుండా త్వరగా పనులు ప్రారంభించి పూర్తి చేసేటట్లు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని తులసి రెడ్డి విజ్ఞప్తి చేశారు.

## రూ.33.26 లక్షలకు పీలేరు కోర్టులో ఐపి దాఖలు

**పీలేరు అక్టోబర్ 23 ప్రభాతవార్త:**

పీలేరు సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో కలికిరికి చెందిన ఇద్దరు వ్యక్తులు వేర్వేరుగా రూ.33.26 లక్షలకు ఐపి దాఖలు చేశారు. గురువారం పీలేరుకు చెందిన న్యాయవాది కె. శివ తెలిపిన కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. కలికిరి పట్టణం, రామ్ నగర్ కాలనీకి చెందిన షేక్ ఖాదర్ బాష అనే వ్యక్తి చిన్న పాటి కూల్ డ్రింక్స్, టీ దుకాణం నిర్వహిస్తూ జీవనం సాగించేవాడు. మరింత ఆర్థికాభివృద్ధి సాధించాలన్న ఆశతో తాను చేస్తున్న వ్యాపారంతో పాటు కలికిరి పరిసర ప్రాంతాల్లో పలువురి నుంచి భూములు లీజుకు తీసుకుని, టమోటా పంట సాగు చేస్తూ వచ్చాడు. వాతావరణం లో ప్రతికూలత, ధరల్లో అస్థిరత కారణంగా టమోటా పంటలో వరుసగా నష్టాలు వచ్చాయి. దీంతో వాటిని అధిగమించడానికి కలికిరి పరిసర ప్రాంతాలకు చెందిన 23 మంది వ్యక్తుల నుంచి రూ.17,76,500లు అప్పులు చేశాడు. టమోటా పంట సాగులో వరుస నష్టాలు చవి చూడడంతో తీసుకున్న అప్పులు వారికి తిరిగి చెల్లించలేక ఐపీ (నెం.27/2025) దాఖలు చేశాడు. అదే క్రమంలో అతని భార్య షేక్ ముంతాజ్ కూడా భర్తకు చేదోడు వాదోడుగా సాయపడాలన్న ఉద్దేశంతో తమ ఇంట్లోనే చీరల వ్యాపారం చేసేదని, వ్యాపారాభివృద్ధి కోసం కలికిరికి చెందిన ఆరుగురి నుంచి రూ.15,50,000లు అప్పు చేసి సూరత్ నుంచి పెద్దఎత్తున చీరలు తెచ్చి విక్రయించేదన్నారు. ఆ వ్యాపారంలోనూ నష్టాలు రావడంతో చేసేది లేక ఆమె కూడా ఐపీ (నెం. 28/2025) దాఖలు చేసింది.

## సామాజిక చైతన్యంలో ట్రిపుల్ ఐటీ విద్యార్థులు

**వేంపల్లె అక్టోబర్:23:(ప్రభాత వార్త)**

సామాజిక చైతన్యంతో ఇడుపులపాయ ట్రిపుల్ ఐటీ విద్యార్థులు ముందడుగు వేస్తున్నారు. ఎన్ ఎస్ ఎస్ యూనిట్ 11, 13, 14, 15 యూనిట్ ఆధ్వర్యంలో కొండాలపల్లె ,తాళ్లపల్లి, కుమ్మరాంపల్లె , కుమార్ కాలువ లో రెండవ రోజు ప్రత్యేక శిబిరాలను నిర్వహించారు. ఆయా గ్రామాలలో అక్షరాస్యత, రోడ్డు భద్రత, స్వేచ్ఛ భారత్ వంటి అంశాలపై అవగాహన మరియు ర్యాలీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వేంపల్లి ఎస్ ఐ తిరుపాల్ నాయక్, ఏఎస్ఐ విజయ్ భాస్కర్ రెడ్డి, వేంపల్లె పంచాయతీ ఈవో ఏమిరెడ్డి నాగభూషణం రెడ్డి, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ దీప్తి రెడ్డి, యూనిట్ ఆఫీసర్లు తిరుపతిరెడ్డి, సుబ్బరాయుడు, గోవర్దన్, మరియు 200 మంది విద్యార్థులు, వాలంటీర్లు పాల్గొన్నారు.



# మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణని అడ్డుకుంటాం

మదనపల్లి అక్టోబర్ 23 ప్రభాత వార్త

మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలో ఉద్యమించి అడ్డుకుంటామని మదనపల్లె వైసిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ పేర్కొన్నారు. గురువారం మదనపల్లె మున్సిపాలిటీ 3, 6 వార్డులు, మదనపల్లె మండలం కొత్తపల్లి, రామసముద్రంలో నిస్సార్ అహమ్మద్ ఆధ్వర్యంలో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కోసం రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గోడపత్రికలు ఆవిష్కరణ, సంతకాల సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా నిస్సార్ అహమ్మద్ మాట్లాడుతూ పేద వర్గాల విద్యార్థులకు వైద్య విద్య నాణ్యతగా అందాలని భావించి మెడికల్ కాలేజీల నిర్మాణాన్ని ప్రారంభించారన్నారు. విజయనగరం, రాజమండ్రి, ఏలూరు, మచిలీపట్నం, నంద్యాల మెడికల్ కాలేజీలు ప్రారంభించి వాటిల్లో 750 ఎంబీబీఎస్ సీట్లను తీసుకొచ్చారని, పాడేరు, పులివెందుల మెడికల్ కాలేజీలను సిద్ధం చేశాక జాతీయ వైద్య మండలి యాభై సీట్ల చొప్పున ఇస్తామని చెప్తే ఇవ్వొద్దని లేఖ రాసి కూటమి ప్రభుత్వం విద్యార్థులకి అన్యాయం చేశారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత మిగిలిన పది కాలేజీలను పిపిపి విధానంలో ప్రైవేట్ భాగస్వామ్యానికి ఇవ్వడం దుర్మార్గమైనదని, తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. వైకాపా పిలుపు మేరకు కోటి సంతకాల సేకరణ ద్వారా కూటమి ప్రభుత్వానికి బుద్ధి చెప్తామని హెచ్చరించారు. మెడికల్ కాలేజీలను యధాతథంగా కొనసాగించేంత వరకు ప్రజా ఉద్యమాన్ని కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్ పర్సన్ మనూజ రెడ్డి అనీషా రెడ్డి, షమీమ్ అస్లాం, మున్సిపల్ వైస్ ఛైర్మన్ జింకా చలపతి, ప్రసాద్ బాబు నాగిరెడ్డి, రహీమ్, చరణ్, సుధాకర్, వినీతాబాయి, ఇర్ఫాన్ ఖాన్, శారద రెడ్డి, మహేశ్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో పాల్గొన్న వైసీపీ నాయకులు

## మంత్రి సమక్షంలో టిడిపిలో చేరిక



రాయచోటిటౌన్, అక్టోబర్ 23, ప్రభాతవార్త

గురువారం పట్టణంలోనే మాసాపేట రెడ్డివారిపల్లె ఒకటో వార్డుకు చెందిన రాయచోటి వైసిపి నాయకుడు పాలంపల్లె అయ్యావార్ రెడ్డి తో పాటు దాదాపు 20 కుటుంబాలు వైసీపీ నుండి టిడిపిలో చేరారు. పార్టీలో చేరిన వారందరికీ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాబోయే రోజులలో వైసీపీ కార్యకర్తలతో పాటు నాయకులు కూడా వైసీపీపై విశ్వాసం కోల్పోతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఐఐసీ డైరెక్టర్ కొండా భాస్కర్ రెడ్డి,రాయచోటి ఏఎంసీ చైర్మన్ అనుంపల్లి రాంప్రసాద్ రెడ్డి టిడిపి సీనియర్ నాయకులు గాజుల ఖాదర్ భాష, బోనమల ఖాదరవల్లి,రవి, జంగం రెడ్డి,వెంకటరామిరెడ్డి, కృష్ణారెడ్డి, శివారెడ్డి,జిలాని,సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 26న గడియారం వేంకట శేషశాస్త్రి

### 44వ సాహిత్య పురస్కార ప్రదాన సభ

ప్రొద్దుటూరు, అక్టోబర్ 23, ప్రభాతవార్త :



రచన సాహిత్య వేదిక, గడియారం వారి కుటుంబీకుల సంయుక్త ఆధ్వర్యంలో దివంగత మహాకవి డాక్టర్ గడియారం వేంకటశేషశాస్త్రి 44వ సాహిత్య పురస్కార ప్రదాన సభ ఆదివారం నిర్వహిస్తున్నట్లు రచన సాహిత్య వేదిక అధ్యక్షులు విహారి (జె.యస్.మూర్తి), కార్యదర్శి డాక్టర్ భూతపురి గోపాలకృష్ణ శాస్త్రి తెలిపారు. స్థానిక వైయంఆర్ కాలనీలోని అరబిందో ఇంటెగ్రల్ హైస్కూల్ (అరవిందాశ్రమం) నందు జరిగే ఈ కార్యక్రమంలో స్వాగతో పన్యాసకులుగా రచన సాహిత్య వేదిక ఉపాధ్యక్షులు గడియారం వేంకట శేషశర్మ, సభాధ్యక్షులుగా ప్రముఖ కథారచయిత డాక్టర్ కొమ్మిశెట్టి మోహన్, పురస్కార ప్రదాత రచన సాహిత్య వేదిక అధ్యక్షులు విహారి (జె.యస్. మూర్తి), ముఖ్య అతిథిగా కవి ఎ.సి. దస్తగిరి, మునిసిపల్ కమీషనర్ సి.హెచ్.రవిచంద్రారెడ్డి, పురస్కార గ్రహీత హైదరాబాదుకు చెందిన యువకవి సాఫ్ట్వేర్ ఇంజనీర్ పరిమి శ్రీరామనాథ్ విచ్చేస్తారని వివరించారు. పరిమి శ్రీరామనాథ్ రచించిన జీవాతువు పురస్కారం పొందిన కావ్యమని, కావ్య పరిచయం కడపకు చెందిన ప్రముఖ అవధాని శారదా ప్రసన్న చేయనున్నారని తెలిపారు. రచన సాహిత్య వేదిక కార్యదర్శి గోపాలకృష్ణ శాస్త్రి, కార్యవర్గ సభ్యులచే ప్రశంసాపత్రం, పురస్కార పత్రం అందిస్తున్నామని వివరించారు. కావున సాహితీ ప్రియులకు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## బత్తల నరసింహ భౌతిక కాయానికి నివాళి

రాయచోటిటౌన్, అక్టోబర్ 23, ప్రభాతవార్త



గురువారం రాయచోటి పట్టణం మాసాపేట వీరబల్లి రోడ్డులో బత్తల నరసింహ అనారోగ్యంతో మరణించిన విషయం తెలిసి రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు రాయచోటి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సుగవాసి ప్రసాద్ బాబు వారి భౌతిక కాయానికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## స్వచ్ఛ భారత్ కార్యక్రమం

బ్రహ్మంగారిమఠం అక్టోబర్ 23 ప్రభాతవార్త



మండల కేంద్రంలోని శ్రీ వీరబ్రహ్మేంద్ర జూనియర్ కళాశాల జాతీయ సేవా పథకం వాలంటీర్ల ఆధ్వర్యంలో కళాశాల కరస్పాండెంట్ డి.ఎల్ రవీంద్రారెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్ ఎస్ కే వల్లి నిర్వహణలో ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంపును నిర్వహించడం జరిగింది. అందులో భాగంగా గురువారం జంగంరాజుపల్లె పరిసర ప్రాంతాల్లో స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించి పరిసరాల్లో ఉన్న పిచ్చి మొక్కలను కంపచట్లను ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించి ఆ ప్రాంతాన్ని శుభ్రం చేశారు. ఈ సందర్భంగా ప్రోగ్రామ్ ఆఫీసర్ మాట్లాడుతూ జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో తమ విద్యార్థుల చేత ఏడు రోజులపాటు వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తూ విద్యార్థులకు అటు గ్రామీణ ప్రాంత ప్రజలకు అవగాహన కలిగిస్తూ పరిసరాలను శుభ్రపరుస్తూ వివిధ రకాల కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగా ఈరోజు స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు బాల సుబ్బయ్య, వీర లక్ష్మి,శారద, విద్యార్థులు పరిసరాలను శుభ్రపరిచారు.

## ఎంప్లాయిస్ యూనియన్ కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

ప్రొద్దుటూరు అక్టోబర్ 23 ప్రభాతవార్త



ప్రొద్దుటూరు డిపోకు చెందిన ఎంప్లాయిస్ యూనియన్ గురువారం జరిగిన సర్వసభ్య సమావేశంలో నూతన డిపో కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. డిపో అధ్యక్షులుగా ఆర్వికె రెడ్డి డిపో కార్యదర్శిగా డ్రైవర్ బీసీ శేఖర్ కోశాధికారిగా శ్రీ కుల్లాయప్పలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో జోనల్ రీజియన్ కార్యదర్శులు పాల్గొని ఉద్యోగుల పదోన్నతుల గురించి స్త్రీశక్తి పథకం విషయంలో ఎదురయ్యే సమస్యల గురించి వివరించారు ఈ సమావేశంలో సుమారు 120 మంది ఉద్యోగస్తులు పాల్గొన్నట్లు ఎంప్లాయిస్ నాయకులు తెలిపారు అలాగే ఇతర సంఘాల నుండి పదిమంది సభ్యులు ఎంప్లాయిస్ యూనియన్ లో చేరినట్లు తెలిపారు నూతనంగా ఎంప్లాయిస్ యూనియన్‌లో చేరిన ప్రతి ఒక్కరికి ఎంప్లాయిస్ యూనియన్ కుటుంబం సాదరంగా స్వాగతించినట్లు తెలిపారు.

## టమోటా పంటలను ఉద్యాన అధికారి పరిశీలన

గాలివీడు, అక్టోబర్ 23(ప్రభాతవార్త):



మండలంలోని ప్యారంపల్లి, గాలివీడు గ్రామాల్లో ఉద్యాన శాఖ అధికారి పి.సింధూరి టమోటా పంటలను పరిశీలించారు. గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా పంటల్లో ఏర్పడే సమస్యలపై రైతులకు జాగ్రత్తలు సూచించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అధిక వర్షాల వలన టమోటా, వంగ వంటి కూరగాయ పంటల్లో మొక్కల ఎదుగుదల తగ్గడం, పూతరాలడం, ఎండు తెగులు, బ్యాక్టీరియా మచ్చతెగులు, కాయకుళ్లు వంటి సమస్యలు తలెత్తే అవకాశం ఉందన్నారు. దీని నివారణకు రైతుల పొలాల్లో నిలిచిన నీటిని తక్షణమే బయటకు పంపి, వర్షాలు ఆగిన వెంటనే 19:19:19 లేదా 13:0:45 లేదా యూరియా వంటి పోషకాలను పిచికారీ చేయాలని సూచించారు. అవసరాన్ని బట్టి సూక్ష్మ పోషకాలను కూడా పిచికారీ చేయాలని ఆమె సూచించారు. అంతేగాక వర్షాలు ఆగిన వెంటనే అంతరసేద్యం చేయడం నేల త్వరగా ఆరేటట్లు చూడటం ద్వారా పంటలకు ఊతమివ్వాలని తెలిపారు. తీగజాతి కూరగాయలను పందిళ్లపై సాగు చేయడం ద్వారా రైతులు నష్టాన్ని తగ్గించుకోవచ్చన్నారు.

## ఎస్.టి.యు మండల శాఖ నూతన కార్యవర్గం

మైదుకూరు, అక్టోబర్ 23, ప్రభాతవార్త:




మైదుకూరు బద్వేల్ రోడ్డు లోని లక్ష్మీ చెన్నకేశవ కళ్యాణ మండపంలో జరిగిన రాష్ట్రోపాధ్యాయ సంఘం(ఎస్టియు) రీజియన్ సమావేశంలో మండల శాఖ బుధవారం నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. మండల శాఖ అధ్యక్షులుగా గోవిందిన్నె కిరణ్ కుమార్,ప్రధాన కార్యదర్శిగా ఈనెపాటి ఈశ్వరయ్య,ఆర్థిక శాఖ కార్యదర్శిగా కె.విజయ నరసింహారాజు లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ అవకాశం కల్పించిన మైదుకూరు మండల రాష్ట్ర, జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలియజేసుకుంటూ మండలంలోని ఉపాధ్యాయులందరికీ అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలియజేశారు. ఈ ఎన్నికలకు పి.రమణారెడ్డి ఎన్నికల పరిశీలకులుగా వ్యవహరించారు.

## వాలీబాల్ పోటీలకు ఎంపికైన విద్యార్థులు

గాలివీడు, అక్టోబర్ 23(ప్రభాతవార్త):



జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలకు గౌతమ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు ఎంపికైనట్లు యాజమాన్యం సైజుథామస్, షింటోఇమ్మానెయుల్‌లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గురువారం రాయచోటిలో జరిగిన నియోజకవర్గ స్థాయి పోటీలలో అండర్-17 ఎస్‌జీఎఫ్ఐ పోటీలలో తరుణ్‌కుమార్‌రెడ్డి, అరవింద్‌లు ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికకావడం చాలా గర్వకారణం అన్నారు. వీరు శుక్రవారం కడపలో జరగబోయే జిల్లా స్థాయి పోటీలలో పాల్గొననున్నారని తెలిపారు. ఈ విద్యార్థులను వ్యాయామ మండల కోఆర్డినేటర్ గంగరాజు, పాఠశాల ప్రిన్సిపల్ లిక్షన్‌పాల్, వ్యాయామ ఉపాధ్యాయుడు పవన్‌కుమార్‌నాయక్, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## పరిశుభ్రత పాటించాలి

ప్రొద్దుటూరు అర్బన్, అక్టోబర్ 23 ప్రభాతవార్త :




పట్టణంలోని ప్రభుత్వ బీసీ బాలికల వసతి గృహములోని బాలికలకు అనిబిసెంట్ మున్సిపల్ హైస్కూల్ నందు గురువారం వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ హిమబిందు మేడం మాట్లాడుతూ వ్యక్తిగత శుభ్రత, పరిసర పరిశుభ్రత, బహిష్టు సమయంలో పరిశుభ్రత, పోషకాహారము, గురించి అవగాహన కల్పించారు.మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీనివాసులు మాట్లాడుతూ వర్షాకాలము నీరు నిల్వ ఉండటంవలన దోమలు విజృంభించే అవకాశం ఉంది కావున దోమతెరలు వాడవలెనని నీటిని కాచి చల్లార్చుకుని త్రాగవలెనని మలేరియా, డెంగ్యూ జ్వరము, మెదడువాపు, చికెన్ గున్యా, రాకుండా చూసుకొనవలెనని తెలిపారు. అనంతరం 102 మంది బాలికలకు ఎత్తు బరువు హిమోగ్లోబిన్ రక్త పరీక్షలు చేసి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్, శోభారాణి కమ్యూనిటీ ఆర్గనైజర్, ఎం.వి సుబ్బారెడ్డి,హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ సత్యవతి, పద్మావతి ఏ.ఎన్.ఎం ఆశాలు, బాలికలు పాల్గొన్నారు.

## మంత్రి సమక్షంలో టిడిపిలో చేరిక

చిన్నమండెం అక్టోబర్ 23 ప్రభాత వార్త:

గురువారం మండలంలోని బోరెడ్డిగారిపల్లిలో మంత్రి స్వగృహం నందు రాయచోటి వైసిపి నాయకుని ముఖ్య అనుచరులు ఖలీల్ భాషా మరియు రాజేంద్రప్రసాద్‌లు మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సమక్షంలో వైసీపీని వీడి టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. వీరికి మంత్రి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో రాయచోటి ఏఎంసీ చైర్మన్ అనుంపల్లి రాంప్రసాద్ రెడ్డి టిడిపి సీనియర్ నాయకులు బోనమల ఖాదరవల్లి,జిలాని, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ గంజే సాహెబ్ బాబా దర్గాలో గ్యార్మీ

పోరుమామిళ్ల రూరల్, అక్టోబర్ 23 ప్రభాతవార్త:



పోరుమామిళ్ల టౌన్ నందు గల శ్రీ గంజే సాహెబ్ బాబా దర్గా నందు గ్యార్మీ పండుగ సందర్భముగా మహబూబ్ సుభాని దర్గాకు జెండాలు సమర్పించి, బద్వేల్ నియోజకవర్గ వైసిపి అదనపు సమన్వయకర్త నల్లేరు విశ్వనాథ రెడ్డి ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో వైసిపి ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీకి జీవం పోయండి

తంబళ్లపల్లె అక్టోబర్ 23 ప్రభాతవార్త :



నియోజకవర్గంలో నకిలీ మద్యం కేసుతో తెలుగుదేశం పార్టీకి మకిలి సోకిందని మీరు జోక్యం చేసుకొని తంబళ్లపల్లె నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీకి జీవం పోయాలని టిడిపి నాయకులు ఎమ్మెల్సీ శ్రీకాంత్ కు మొరపెట్టుకున్నారు. గురువారం మండల టిడిపి అధ్యక్షుడు రెడ్డప్పరెడ్డి, సీనియర్ నాయకుడు వెంకట్‌రెడ్డిలో ఆధ్వర్యంలో టిడిపి నాయకులు ఎమ్మెల్సీ శ్రీకాంత్‌కు పార్టీ స్థితిగతులపై వివరించారు. పార్టీ అధికారంలో ఉన్నా తెలుగుదేశం పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ఎలాంటి గౌరవం లేదని నాడు వైకాపా అరాచక పాలనలో కేసులు, అరెస్టులు, దాడులు భరించినా నేటికీ ఆ గాయాలు మానలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా పార్టీ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు సిద్ధాంతాలకు అనుగుణంగా పనిచేస్తున్న నిజమైన నాయకులకు, కార్యకర్తలకు న్యాయం జరిగేలా చూడాలని కోరారు. ఎమ్మెల్సీ శ్రీకాంత్ మాట్లాడుతూ తంబళ్లపల్లె నియోజకవర్గం పార్టీకి కంచుకోటని పార్టీఅధ్యక్షులు చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు తంబళ్లపల్లె నియోజకవర్గం లో ప్రక్షాళన జరుగుతుందని అక్కడి నాయకులు, కార్యకర్తలు, ప్రజలకు నిస్వార్థంగా సేవ చేసే నాయకుడిని నియమించి పార్టీకి పూర్వ వైభవం తీసుకురావడానికి కృషి చేస్తామని హామీ ఇవ్వడంతో టిడిపి నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

## ప్రభుత్వం అండగా ఉంటుంది

పోరుమామిళ్ల రూరల్, అక్టోబర్ 23 ప్రభాతవార్త:



ఇటీవల కురిసిన వర్షాలకు నష్టపోయిన ఈ క్రాప్ చేయించుకున్న రైతులు అధైర్య పడవద్దని ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందని బద్వేల్ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ బసిరెడ్డి రవీంద్రారెడ్డి పేర్కొన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని ఏడు మండలాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామని వాటి ద్వారా రైతుల ధాన్యాన్ని ప్రభుత్వమే గిట్టుబాటు ధరకు కొనుగోలు చేస్తుందన్నారు. ఈ క్రాప్ చేసుకున్న ప్రతి రైతుకు ప్రభుత్వం నష్టపరిహారం అందిస్తుందన్నారు. ప్రతి రైతులు ధాన్యం అమ్ముకోవాలంటే వారికి సంబంధించిన రైతు భరోసా కేంద్రానికి వెళ్లి సంప్రదించాలన్నారు.

## ఉద్యోగ, ఉపాధ్యాయుల పట్ల చులకన భావం తగదు

కలసపాడు, అక్టోబర్ 23ప్రభాతవార్త:



ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులను చులకన భావంతో చూసే వైఖరి మానుకోవాలని ఎస్టీయూ కలసపాడు మండలశాఖ అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు సి.వెంకటరెడ్డి, బి.ఎన్.వి ప్రసాద్‌లు ప్రభుత్వానికి హితవు పలికారు. మండల కేంద్రమైన కలసపాడులో గురువారం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూలు ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేసి, ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల వద్దకు చేర్చడంలో విశేషకృషి చేస్తున్న ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వాలు వ్యవహరించే తీరు సరిగా లేదన్నారు. పిఆర్సి, ఐఆర్ ప్రకటన, డిఏల ప్రకటన, బకాయిల చెల్లింపు, సరెండర్ లీవ్ చెల్లింపులు, పెన్షనరీ బెనిఫిట్స్ చెల్లింపుల విషయంలో ప్రభుత్వాలు వ్యవహరిస్తున్న తీరుతో ఉద్యోగ ఉపాధ్యాయులు ఆవేదనతో రగిలిపోతున్నారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయులను ప్రభుత్వంలో భాగంగా గుర్తించి, వారి సమస్యల పరిష్కారంపై దృష్టి సారించి 12వ పిఆర్సి కమిషన్ నియమించి, వెంటనే 30 శాతం ఐఆర్ ను ప్రకటించడంతో పాటు, 11వ పిఆర్సి బకాయిలుడిఏ బకాయిలు, సరెండర్ లీవ్ బిల్లుల చెల్లింపులు చేపట్టాలన్నారు. లేనిపక్షంలో మరో బిఆర్టిఎస్ లాంటి మహోద్యమాన్ని చవిచూడక తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాకార్యవర్గ సభ్యులు ఎం.శేఖర్ బాబు, ఎస్.వి.సత్యనారాయణ, వినోద్, శివారెడ్డి, బాలరాజునాయక్ పాల్గొన్నారు.

## దీక్ష వస్త్రాలు పూజా సామాగ్రి పంపిణీ

బ్రహ్మంగారిమఠం అక్టోబర్ 23 ప్రభాతవార్త



మండల కేంద్రంలోని శ్రీకృష్ణదేవరాయ బలిజ తెలగ కాపు నిత్య అన్నదాన సంఘం అధ్యక్షుడు దర్మిశెట్టి శ్రీనివాస్ (అశోక్)ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి మాలాధారణ ధరించే స్వాములకు గురువారం బలిజ అన్న సత్రం నందు అయ్యప్ప స్వామి దీక్షకు సంబంధించిన పంచలు, టవాళ్లు,మాలలు, పూజా సామాగ్రి, అయ్యప్ప స్వామి నామాల పుస్తకం, పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు మాట్లాడుతూ తొలివిడతగా 80 మందికి పంపిణీ చేయడం జరిగింది రెండో విడతగా 15 వ తేదీన మిగిలిన వారికి పంపిణీ చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో కొక్కు రవి రాయల్, గురుస్వామి ఆకుల శివకుమార్ స్వామి, పలుగురాళ్లపల్లె గురుస్వామి గురవయ్య స్వామి, మల్లెపల్లె గురు స్వామి దొల్లు రమణయ్య, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## డయాలసిస్ కేంద్రం ఏర్పాటు అభినందనీయం

పీలేరు, అక్టోబర్ 23 ప్రభాతవార్త:



పీలేరులో డయాలసిస్ కేంద్రంను ఏర్పాటు చేయడానికి ఎమ్మెల్యే ఎంతో చొరవ తీసుకున్నారని, దాని ప్రతిఫలమే దీనికి కారణమని రాష్ట్ర రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షులు పులి సత్యనారాయణ రెడ్డి అన్నారు. గురువారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ఎమ్మెల్యేగా పనిచేస్తూ ప్రజా సమస్యల పరిష్కారంలో నిబద్ధతతో ఉన్నారు. ఆయన కృషి ఫలితంగా పీలేరు నియోజకవర్గం అభివృద్ధి దిశగా దూసుకుపోతోంది. డయాలసిస్ కేంద్రం ద్వారా సుమారు 10 మండలాల ప్రజలు ప్రయోజనం పొందుతున్నారు. ఇది నియోజకవర్గ ప్రజలకు గొప్ప వరప్రసాదం" అని వివరించారు.

## పెండింగ్ జీతాలు వెంటనే చెల్లించాలి

ప్రొద్దుటూరు అర్బన్, అక్టోబర్ 23 ప్రభాతవార్త :



జిల్లా ఆస్పత్రి శానిటేషన్ కార్మికులు, ఎఐటియుసి నాయకులు జిల్లా కార్యదర్శి నాగ సుబ్బారెడ్డి, పట్టణ నాయకులు హరి,ఏసోబు ఆసుపత్రి సూపరెంటెంట్ ను కలిసి పెండింగ్‌లో ఉన్న 72 మంది శానిటేషన్ కార్మికులకు జీతాలు చెల్లించాలని వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో నాగ సుబ్బారెడ్డి మాట్లాడుతూ గత నాలుగు నెలల నుండి 72 మంది శానిటేషన్ కార్మికులకు జీతాలు చెల్లించకుండా పెండింగ్లో పెట్టడం చాలా బాధాకర విషయం అన్నారు. జీతాలు లేకుండా వారు ఎలా పని చేస్తారని వెంటనే జీతాలు చెల్లించకుంటే ఆందోళన బాట పడతామని ఆసుపత్రి వద్ద ధర్నా చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో శానిటేషన్ సిబ్బంది ఇతర నాయకులు పాల్గొన్నారు.

## భర్త చేతిలో భార్య హత్య

పీలేరు, అక్టోబర్ 23 ప్రభాతవార్త:

కెవిపల్లె మండలంలోని మారేళ్ళ గ్రామం కొండకిందపల్లి హరిజనవాడలో దారుణ సంఘటన చోటుచేసుకుంది. కుటుంబ కలహాల నేపథ్యంలో భర్త ఉటుపల్లి రమణ తన భార్య యశోదమ్మ (38)ను హతమార్చిన ఘటన గురువారం వెలుగులోకి వచ్చింది. పోలీసుల సమాచారం మేరకు రమణ, యశోదమ్మ దంపతులు కొన్ని సంవత్సరాలుగా కువైట్‌లో కూలీ పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నారు. ఇటీవల 4 నెలల క్రితం స్వగ్రామానికి వచ్చిన ఈ దంపతుల మధ్య అనుమానాలు, మనస్పర్థలు తీవ్రరూపం దాల్చాయి. క్షణిక ఆవేశంతో రమణ భార్య యశోద పై దాడి చేసి ఆమెను అక్కడికక్కడే హతమార్చినట్లు పోలీసులు తెలిపారు. యశోదమ్మ మృతితో కుటుంబంలో విషాదం నెలకొంది. ఇద్దరు చిన్నారులు తల్లిని కోల్పోవడంతో దుఃఖంలో మునిగిపోయారు. సమాచారం అందుకున్న కలకడ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ లక్ష్మన్న, కె.వి.పల్లి ఎస్.ఐ. బృందంతో కలిసి ఘటనాస్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. గ్రామంలో తీవ్ర విషాదఛాయలు అలుముకున్నాయి.

## పీలేరు పట్టణానికి డయాలసిస్ కేంద్రం మంజూరు

### హర్షం వ్యక్తం చేసిన జనసేన నేత కలప రవి.

పీలేరు, అక్టోబర్ 23 ప్రభాతవార్త:



తిరుపతి, చిత్తూరు, అన్నమయ్య జిల్లాల నడిబొడ్డున ఉన్న పీలేరు పట్టణానికి డయాలసిస్ కేంద్రం మంజూరు కావడం పట్ల స్థానిక ప్రజల్లో ఆనందం వ్యక్తమవుతోంది. ఈ సందర్భంగా ఉమ్మడి చిత్తూరు జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి మరియు పీలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కలప రవి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పీలేరు పట్టణానికి డయాలసిస్ కేంద్రం మంజూరు కావడం అత్యంత హర్షణీయ విషయం. ఈ కేంద్రం ద్వారా చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలకు, ముఖ్యంగా మూత్రపిండాల వ్యాధులతో బాధపడుతున్న రోగులకు ఎంతో ఉపశమనం లభిస్తుంది. కూటమి ప్రభుత్వం ఆరోగ్య సేవల విస్తరణకు కృషి చేస్తోందని, గ్రామీణ ప్రజలకు సమీపంలోనే నాణ్యమైన వైద్య సదుపాయాలు అందుబాటులోకి రావడం మంచి పరిణామం" అని అన్నారు. పీలేరు కేంద్రం ప్రారంభం కావడంతో తిరుపతి మరియు చిత్తూరు వైపు ఒత్తిడి తగ్గి, ప్రాంతీయ వైద్య సదుపాయాలు మరింత బలపడతాయని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.

## భారీ వర్షాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

తంబళ్లపల్లె అక్టోబర్ 23 ప్రభాతవార్త :



మండలంలో గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు జలాశయాలు నిండి మరవ పోతున్నాయని జల ప్రవాహాల వద్ద ప్రజలు, ముఖ్యంగా విద్యార్థులు ప్రమాదాలకు గురికాకుండా జాగ్రత్తగా వ్యవహరించాలని ఎంపీడీవో బాపూజీ పట్నాయక్ సూచించారు. గురువారం ఆయన డిప్యూటీ ఎంపీడీవో ఈశ్వర్‌రెడ్డితో కలిసి మండలంలోని కొటాల, గోపిదిన్నే, జుంజురపెంట, ఆర్ ఎన్ తాండ పంచాయతీలలో సుడిగాలి పర్యటనలు చేశారు. జల ప్రవాహాల వద్దకు వెళ్లి ప్రజలను అప్రమత్తం చేయడంతో పాటు సంబంధిత రెవెన్యూ, సచివాలయ అధికారులకు పలు సూచనలు సలహాలు చేశారు. అనంతరం సచివాలయాలను తనిఖీ చేసి సిబ్బందితో సమీక్ష జరిపి పెద్దేరు ప్రాజెక్టు, చెరువుల జల ఉధృతిపై ఆరా తీసి ఎక్కడైనా సమస్యలు ఏర్పడితే పరిష్కరించడానికి సిద్ధంగా ఉండాలన్నారు.

## ప్రయివేట్‌కరణపై ప్రజలు ఉద్యమించాలి

రామసముద్రం,అక్టోబర్23 ప్రభాతవార్త



ప్రభుత్వం పిపిపి విధానంలో మెడికల్ కాలేజిలకు వ్యత్యాసం ప్రతిఒక్కరూ తెలుసుకోవాలి ప్రయివేటు దోపిడీకి వ్యతిరేకంగా ప్రజలు పోరాటం చేయాల్సిన అవసరం ఎంతయినా ఉన్నదని నియోజకవర్గ సమన్వయ కర్త నిసార్ అహ్మద్ పిలుపునిచ్చారు. మాజీ ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు రాష్ట్రంలో ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రయివేటుకు అప్పగించే కూటమి ప్రభుత్వం వ్యతిరేకిస్తూ నియోజకవర్గ సమన్వయ కర్త నిసార్ అహ్మద్ మండల వైసీపీ పార్టీ అధ్యక్షులు కేశవరెడ్డి స్టేట్ బిసి జనరల్ సెక్రెటరీ గెవన్న ఆధ్వర్యంలో కోటి సంతకాలు సేకరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. మెడికల్ కళాశాల ప్రయివేటి కరణకు వ్యతిరేకంగా ముద్రించిన పాంప్లెట్ల సంతకాల సేకరణ పారాన్ని ఆవిష్కరించి నిసార్ అహ్మద్ మండల వైసీపీ నాయకులు సంతకాలు చేశారు. స్టేట్ వైసీపీమహిళా జనరల్ సెక్రటరీ అనూష రెడ్డి, జింకా చలపతి మాట్లాడుతూ సి ఎం చంద్రబాబు నాయుడు విజనరీ పేరుతో ప్రభుత్వం ఆస్తులను ప్రయివేటి పరం చేస్తున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో జడ్పిటిసి, జిల్లా ఉపాధ్యక్షులు సిహెచ్ రామచంద్రారెడ్డి, మండల అధ్యక్షులు కేశవరెడ్డి, స్టేట్ బీసీ జనరల్ సెక్రెటరీ గెవన్న,వైస్ ఎంపీపీ రమణారెడ్డి,మాజీ మండల కన్వీనర్ భాస్కర్ గౌడ్,పాలా బత్తుల సుబ్రహ్మణ్యం, మున్వర్ భాష, బీసీ మండల అధ్యక్షులు రెడ్డి వీరే గౌడ్, రైతు విభాగం అధ్యక్షులు ఈశ్వర్ రెడ్డి, డాక్టర్ ప్రకాష్, మైనార్టీ నాయకులు సర్దార్ భాష, మహబూబ్ బాషా, దర్శన్ గౌడ్,గొల్లపల్లి నాగరాజ సిహెచ్ మంజునాథ రెడ్డి,మండల యూత్ కన్వీనర్ బాలాజీ, సుజ్ఞాన మూర్తి, సిపిఐ నాగప్ప,కత్తి వాలెప్ప,జికె చంద్ర,ఎలకపల్లి విజయ్, ఆర్బికే కృష్ణమూర్తి, విజయారెడ్డి, బొంపల్లి రెడ్డి,వాటర్ షమీ, జబి, మాల మహానాడు నియోజకవర్గ నాయకులు అంబరీష్,భాస్కర్,ఎస్సీ అధ్యక్షులు కృష్ణప్ప, కొమ్ము నారాయణస్వామి, శివ,రమణ, తదితరులు పాల్గొన్నారు.

## రసాభాసగా కమిటీ సభ్యుల ఎన్నిక

రామసముద్రం అక్టోబర్ 23 ప్రభాతవార్త



మండలంలో టిడిపి సంస్థాగత ఎన్నికలలో భాగంగా గ్రామ కమిటీ సభ్యుల ఎన్నిక ప్రకటన రసాభాసగా మారింది. గత రెండు నెల ల ముందు టీడీపీ అధిష్టానం రామసముద్రం మండల సంస్థాగత ఎన్నికల కోసం పార్టీ పరిశీలకులుగా కరణం శ్రీనివాసులు ను నియమించింది. వీరి సమక్షంలో ప్రతి పంచాయతి లోని టిడిపి నేతలు, కార్యకర్తల సమావేశంలో కమిటీ అధ్యక్షులు, సభ్యుల ను ఎన్నుకున్నారు. అయితే గ్రామ కమిటీ అధ్యక్షులు, సభ్యుల ఎంపిక జరిగి మూడు నెలలు కావస్తున్నా వారి అధికారిక ప్రకటన జరగలేదు. ఇందుకుగాను పరిశీలకులు శ్రీనివాసులు గురువారం మండలానికి వచ్చారు. అయితే ఈ కార్యక్రమానికి మండలంలో కొందరు టిడిపి నాయకులకు మాత్రమే ఆహ్వానం అందిందనీ ,చాలా మందికి సమాచారం ఇవ్వలేదని పలువురు నేతలు శ్రీనివాసులు ప్రశ్నించారు. ఈ విషయం పై నాయకులు,శ్రీనివాసులు మధ్య వాదోపవాదాలు చోటుచేసుకున్నాయి. ఓ దశలో మీరు మద్యం సేవించి వచ్చి గొడవ చేస్తున్నారనీ, నాయకులను కార్యకర్తలను ఉద్దేశించి శ్రీనివాసులు అనుచిత వ్యాఖ్యలు చేశారు.దీనిని నిరసిస్తూ టిడిపి నేతలు శ్రీనివాసులు చేసిన అనుచిత వ్యాఖ్యలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.శ్రీనివాసులు పరిశీలకులుగా వచ్చినప్పటి నుండి మండలంలో నిజమైన టిడిపి నేతలకు,కార్యకర్తలకు గుర్తింపు లేకుండా ఓ వర్గానికే వత్తాసు పలుకుతున్నారని,రామసముద్రం సంస్థగత ఎన్నికల పరిశీలకులుగా శ్రీనివాసులు మార్చాలని,లేని పక్షంలో రాబోయే స్థానిక ఎన్నికలలో పార్టీ తీవ్రంగా నష్ట పోతుందని టిడిపి నేతలు స్పష్టం చేశారు.

## ఎర్రచందనం కేసులో ఇద్దరికి జైలుశిక్ష

పీలేరు , అక్టోబర్ 23 ప్రభాతవార్త:

ఎర్రచందనం కేసులో ఇద్దరు ముద్దాయిలకు ఐదు సంవత్సరాల జైలుశిక్ష విధించినట్లు ఎస్ఆర్వో జయప్రసాద్ తెలిపారు. గురువారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ 2018 డిసెంబర్ 6న పీలేరు మండలం మేళ్లచెరువు. వద్ద ఎర్రచందనం తరలిస్తుండగా ఫారెస్ట్ అధికారులు దాడి చేశారు. ఈ దాడిలో తమిళనాడు రాష్ట్రం వేలూరు జిల్లా బాలప్పనూరుకు చెందిన కుప్పుస్వామి. విజయ్ కుమార్ తిరువణ్ణామలై జిల్లా, కొట్టుతూరుకు చెందిన రామరాజు పట్టుపడ్డారు. ఈ కేసు పూర్వాపరాలను పరిశీలించిన తిరుపతి రెడ్ సాండిల్ స్మగ్లింగ్ స్పెషల్ కోర్టు జడ్జి ఎ. నరసింహమూర్తి తీర్పు ఇచ్చారు. ముద్దాయిలకు ఐదు సంవత్సరాల జైలుశిక్ష తోపాటు రూ.3 లక్షలు చొప్పున నగదు జరిమానా విధించారు. ముద్దాయిలను నెల్లూరు సెంట్రల్ జైలుకు తరలించినట్లు ఎస్ఆర్వో తెలిపారు.

# మదనపల్లె జిల్లా కోసం ఉద్యమం ఉధృతం చేద్దాం


సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

**మదనపల్లి అక్టోబర్ 23 ప్రభాతవార్త**

మదనపల్లె జిల్లా సాధన కోసం ఉద్యమాన్ని ఉధృతం చేద్దామని, ఆ సంస్థ ప్రతినిధులు కోరారు. గురువారం ఉదయం స్థానిక సిపిఐ కార్యాలయం నందు జిల్లా సాధన సమితి ముఖ్య ప్రతినిధుల సమావేశం జరిగింది. జిల్లా సాధన సమితి కో కన్వీనర్ తోపు కృష్ణప్ప అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో కన్వీనర్ పీటీయం శివప్రసాద్, కో కన్వీనర్ బి. శ్రీచందు, సిపిఐ నాయకుడు మురళి, ఏఐటియూసి నాయకుడు ముబారక్, బాస్ నాయకుడు నీరుగట్టి రమణ తదితరులు మాట్లాడుతూ, తాము అధికారంలోకి వచ్చిన మొదటి ఆరు నెలల్లోనే మదనపల్లె జిల్లా ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేష్ లు, అధికారం చేపట్టి పదహారు నెలలు దాటినా మదనపల్లె జిల్లాను ప్రకటించక పోవడం వారికి ఎంతమాత్రం తగదని, వెంటనే మదనపల్లె జిల్లాపై స్పష్టమైన ప్రకటన చేసి, మాట నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. మదనపల్లె జిల్లా ప్రకటన వెలువడే వరకూ ఉద్యమాన్ని మరింత ఉధృతం చేయాలని సమావేశంలో తీర్మాణం చేశారు. ఇందులో భాగంగా ఈనెల 28న స్థానిక బెంగళూరు రోడ్డులోని రవీంద్రనాథ్ ఠాగూర్ కాటేజీ వద్ద నిర్వహిస్తున్న పెద్దమనుషుల సమావేశానికి, అన్ని రాజకీయ పక్షాల నేతలు, పుర ప్రముఖులతోపాటు ప్రజా సంఘాలు, కుల సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, విద్యార్థి, ఉద్యోగ, జర్నలిస్ట్, కార్మిక, రైతు సంఘాల ప్రతినిధులు, సీనియర్ సిటీజన్స్, కవులు, కళాకారులు, రచయితలు, మేధావులు స్వచ్ఛందగా హాజరై విజయవంతం చేయాలని సమావేశంలో పిలుపునిచ్చారు. సకలజనుల భాగస్వామ్యంతో జరిగే ఈ "పెద్దమనుషుల సమావేశం"లో భవిష్యత్ ఉద్యమ కార్యాచరణను ప్రకటిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో బాస్ మరియు వీసీకే నాయకులు సొన్నికంటి రెడ్డెప్ప, జి.వి. రమణ, బురుజు రెడ్డిప్రసాద్, బహుజన సేన నాయకులు మనోహర్ రెడ్డి, భాను, సిపిఐ మండల కార్యదర్శి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నిత్యపూజ కోన ఆలయ చైర్మన్‌గా రాజేంద్రప్రసాద్ యాదవ్ ప్రమాణ స్వీకారం



**సిద్ధవటం అక్టోబర్ 23 ప్రభాతవార్త**

సిద్ధవటం మండలం ముంతాటి పల్లె గ్రామం లంకమల అభయారణ్యంలో వెలసిన శ్రీ నిత్య పూజస్వామి ఆలయ పాలకమండలి సభ్యుల ప్రమాణ స్వీకారానికి రాజంపేట నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి చమర్తి జగన్మోహన్ రాజు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు ఆయనకు ఆలయ సంప్రదాయాలతో ఘన స్వాగతం పలికి ఘనంగా సత్కరించారు మండలంలోని వంతటిపల్లి గ్రామం లంకమల అభయారణ్యంలో వెలిసిన శ్రీ నిత్య పూజేశ్వర నూతన ఆలయ పాలక మండలి సభ్యుల చేత సిద్ధవటం రంగనాథ స్వామి ఆలయంలో గురువారం ఎండోమెంట్ ఈవో శ్రీధర్ ప్రమాణ స్వీకారం చేయించారు ఆలయ చైర్మన్ గా జంగిటి రాజేంద్రప్రసాద్ యాదవ్ పాలకవర్గ సభ్యులు, మల్లేశ్వరి, వసంత, వెంకటసుబ్బయ్య, కృష్ణయ్య, పార్వతమ్మ, వెంకటసుబ్బయ్య, రాజేశ్వరి, శివారెడ్డి రూప ప్రమాణ స్వీకారం చేయించారు ఈ సందర్బంగా నియోజకవర్గ ఇంచార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు మాట్లాడుతూ నిత్యపూజేశ్వర కోన ఆలయ అభివృద్ధికి నూతనంగా ఎన్నికైన చైర్మన్ రాజేంద్రప్రసాద్ యాదవ్ పాలక మండలి సభ్యులు ఒక బాధ్యతగా తీసుకొని భక్తులకు మెరుగైన వసతుల కోసం కృషి చేయాలని తెలిపారు. మహిళలకు టాయిలెట్ గదులు, రెండవ ముఖ ద్వారం నుండి పంచలింగాల వరకు తారు రోడ్డు నిర్మాణ పనులు చేపట్టిందుకు నా వంతు పూర్తిగా ఆలయ అభివృద్ధి కోసం కృషి చేస్తానని టిడిపి ఇంచార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు తెలిపారు. ప్రతి సోమవారం శివ దర్శనానికి వచ్చే భక్తుల సంఖ్య రెట్టింపు అయ్యేటట్లు చూడాలని తెలిపారు. ఆలయ చైర్మన్ రాజేంద్రప్రసాద్ యాదవ్ మాట్లాడుతూ నియోజకవర్గ ఇంచార్జ్ జగన్మోహన్ రాజు సహకారంతో ఆలయ అభివృద్ధి కోసం తనవంతు కృషిచేసి భక్తులకు మెరుగైన వసతులు ఏర్పాటు చేస్తామని కార్తీక మాసాలలో వచ్చే శివ భక్తులకు ఇలాంటి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షులు దశరధ నాయుడు, టిడిపి మండల అధ్యక్షులు రాజశేఖర్, యాదవ్ రాష్ట్ర దూదేకుల సంక్షేమ కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ వీరభద్రుడు రాష్ట్ర బీసీ సెల్ కార్యనిర్వహణ కార్యదర్శి శ్రీనివాసులు నాయుడు మాజీ సింగిల్ విండో అధ్యక్షులు జ్యోతి జగదీశ్వర్ రెడ్డి మాజీ మండల ప్రెసిడెంట్ నరసింహారెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్లు, సంజీవరెడ్డి, జవహర్ భాష, మాజీ జెడ్పిటిసి చలమయ్య, టిడిపి మాజీ మండల అధ్యక్షులు శనివారపు మోహన్ రెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ శంకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి వీరనాల రామచంద్ర టిడిపి మండల కన్వీనర్ మామిడి సుబ్బారెడ్డి ఎంపీపీ ప్రతినిధి జ్యోతి చంద్రశేఖర్, సింగిల్ విండో డైరెక్టర్ బాలిరెడ్డి ఎండోమెంట్ ఈవో శ్రీధర్, ఇన్స్పెక్టర్ జనార్దన్, సిబ్బంది చంద్ర మండల టిడిపి నేతలు, సర్పంచ్ తెలుగు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## 60 మందికి కోటి రూపాయల ఋణం మంజూరు



**చిన్నమండెం అక్టోబర్ 23 ప్రభాతవార్త:**

మండలంలోని 6 యస్‌హెచ్‌జి సంఘాల సభ్యులు 60 మందికి గురువారం స్టేట్ బ్యాంక్ ద్వారా కోటి రూపాయలు ఋణాన్ని మేనేజర్ వెంకటయ్య ఆధ్వర్యంలో పాడి ఆవుల కొరకు బ్యాంక్ లింకేజ్ రుణమేళ క్రింద అందచేయడం జరిగింది. ఈ సమావేశానికి డీఆర్డీఏ పీడీ నాగేశ్వర్ రావు, బ్యాంక్ ఎల్డిఎం ఆంజనేయులు, డిపిఎం బిఎల్ లక్ష్మీ ప్రసాద్‌రెడ్డి, ఏపీఎం రెడ్డమ, సిసిలు నాగరాజు, రెడ్డన్న, అంజలి, వెంకటలక్ష్మి, సుధామణి. విఒఎలు, యస్‌హెచ్‌జి సభ్యులు పాల్గొన్నారు.

## ప్రజలకు మెరుగైన సేవలు అందించండి


మందులను పరిశీలిస్తున్న డిసిహెచ్ఎస్ డాక్టర్ ఆంజనేయులు

**లక్కిరెడ్డిపల్లి; అక్టోబర్ 23, ప్రభాత వార్త**

డాక్టర్లు అందుబాటులో ఉండి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని డిసిహెచ్ఎస్ డాక్టర్ ఆంజనేయులు పేర్కొన్నారు గురువారం స్థానిక కమ్యూనిటీ ఆసుపత్రిని ఆయన అకస్మికంగా తనిఖీ చేశారు సందర్బంగా రికార్డులు మెడిసిన్ ఎక్రే హాల్ కాన్పుల గది ఆయన పరిశీలించారు ఆంధ్రప్రభ గారి మాట్లాడుతూ అన్నమయ్య జిల్లాలోని రైల్వే కోడూరు లక్కిరెడ్డిపల్లి ఆసుపత్రిలో గైనకాలజిస్ట్ పోస్టు ఖాళీగా ఉండాలని వీటిని తొందర్లో భర్తీ చేస్తామన్నారు డాక్టర్లు అందుబాటులో ఉండి ప్రజలకు సేవలందించాలన్నారు ఎటువంటి పరిస్థితులు ఆసుపత్రి వచ్చిన వారిని రెఫర్ చేయవద్దని ఇక్కడే చికిత్స చేయించాలన్నారు ప్రతి రోజు ఆసుపత్రికి వచ్చే రోజులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు మెడిసిన్ ఎప్పటికప్పుడుకి అందుబాటులో ఉండాలన్నారు విషపురుగులు ఇంజక్షన్లు సునకమల ఇంజక్షన్లు ఉన్నాయని సూపర్డెంట్ సులోచన తెలిపారు ఈ కార్యక్రమంలో డాక్టర్లు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## జాతీయ స్థాయికి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపిక

**కడప కార్పొరేషన్ సెప్టెంబర్ 23 ప్రభాతవార్త:**

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గంగనపల్లె విద్యార్థులు పోల్ వాల్ట్ ఈవెంట్ నందు పథకాలు సాధించి జాతీయ స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఇక్బాల్, వ్యాయామ ఉపాధ్యాయుడు శివశంకర్ రెడ్డి తెలిపారు. మంగళవారం, బుధవారం ఈస్ట్ గోదావరి జిల్లా పెదవేగి మండలంలోని బాలయోగి గురుకుల పాఠశాల నందు అండర్ 19 స్కూల్ గేమ్స్ రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలలో విజయం సాధించినట్లు పేర్కొన్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గంగనపల్లె విద్యార్థులు పోల్ వాల్ట్ ఈవెంట్ లో వి.సుహానా ఫౌజియా 2:30 ఎంటిఎస్ ఎత్తు దూకి బంగారు పథకం సాధించింది. వి.మోసిన 1:65 మీటర్ల ఎత్తు దూకి వెండి బతకం సాధించిందన్నారు. నవంబర్ 26వ తేదీ నుండి 30వ తేదీ వరకు హర్యానా రాష్ట్రంలోని భవాని నందు జరిగే 69వ జాతీయస్థాయి స్కూల్ గేమ్స్ పోటీలకు ఎంపికయ్యారని వెల్లడించారు. వీరి ఎంపిక పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఇక్బాల్, వ్యాయామ ఉపాధ్యాయుడు శివశంకర్ రెడ్డి ఉపాధ్యాయ బృందం హర్షం వ్యక్తం చేశారు.



## జాతీయ స్థాయి పోటీలలో విద్యార్థుల ప్రతిభ

**రాజంపేట,అక్టోబర్ 23 ప్రభాతవార్త**

కడపలోని కె.ఎస్.ఆర్.ఎం ఇంజినీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో నిర్వహించిన "ఎక్సెల్సియర్ – 2025 జాతీయ స్థాయి మేనేజ్‌మెంట్ విద్యార్థుల మీట్‌లో అన్నమాచార్య పీజీ కాలేజ్ ఆఫ్ కంప్యూటర్ స్టడీస్ విద్యార్థులు తమ ప్రతిభను చాటారు. ఎక్సెల్సియర్ కార్యక్రమాన్ని చక్రవ్యూహ, సహారజిత్, ఫిన్ శాస్త్ర గా విభజించారు. విద్యార్థుల వ్యాపార అవగాహన, ఆర్థిక విశ్లేషణ, మానవ వనరుల నిర్వహణలో సృజనాత్మకతను అంచనా వేసే విధంగా పోటీ నిర్వహించారు. ఈ పోటీలలో అన్నమాచార్య పీజీ కాలేజ్ విద్యార్థులు జట్టు రూపంలో చురుకుగా పాల్గొని విజయాలను నమోదు చేశారు. "ఫిన్ శాస్త్ర – ఫైనాన్స్ గేమ్" విభాగంలో ఆర్. భారత్ కుమార్, వై. కార్తీక్, బి. కిషోర్ లతో కూడిన బృందం రెండవ బహుమతి గెలుచుకోగా, "చక్రవ్యూహ – మార్కెటింగ్ గేమ్" విభాగంలో పి. వరలక్ష్మి , ఎల్. వర్ష కావ్య లు మూడవ బహుమతి సాధించారు. విద్యార్థుల ఈ విజయంపై కళాశాల ప్రిన్సిపాల్ , అధ్యాపక బృందం హర్షం వ్యక్తం చేస్తూ, విద్యార్థులు మేనేజ్‌మెంట్ రంగంలో తమ ప్రతిభను జాతీయ స్థాయిలో చాటుకోవడం గర్వకారణమని పేర్కొన్నారు. ఈ విజేత విద్యార్థులను అన్నమాచార్య యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డా. ఈ. సాయి బాబా రెడ్డి , వైస్ చైర్మన్ సి. యెల్లారెడ్డి , పీజీ కాలేజ్ ప్రిన్సిపాల్ డా. డి. జె. సమత నాయుడు అభినందించారు. విద్యార్థుల కృషి, జట్టు సమన్వయం, సృజనాత్మక ఆలోచనలను ప్రశంసిస్తూ, వారు భవిష్యత్తులో మరిన్ని జాతీయ అంతర్జాతీయ వేదికలపై తమ ప్రతిభను చాటాలని ఆకాంక్షించారు.

## విద్యుత్ సిబ్బందితో ఎస్ఈ సమావేశం



**ఒంటిమిట్ట అక్టోబర్.23(ప్రభాత వార్త)**

గత రెండు రోజుల నుంచి ఇరు మండలాల్లో అధిక వర్షాలు నమోదు కావడంతో మండల ప్రజల రక్షణ దృష్ట్యా యుద్ధ ప్రాతికన బాధ్యతల్లో తక్షణ చర్యలు చేపట్టేందుకు తగిన విధంగా సలహాలు ఇచ్చేందుకు గురువారం విద్యుత్ శాఖ సూపరిండెంట్ ఇంజనీరు ఎస్. రమణ విద్యుత్ శాఖ సిబ్బందితో అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన సిబ్బందితో మాట్లాడుతూ రాబోయే రెండు రోజుల్లో భారీ వర్షాలు ఎక్కువగా పడతాయని కావున సిద్దవటం ,ఒంటిమిట్ట మండలాల విద్యుత్ సిబ్బంది విద్యుత్ అంతరాయం లేకుండా ఎప్పటికప్పుడు పరిరక్షించాలని విద్యుత్ సరఫరాల విషయంలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకూడదని ప్రకృతి పరంగా ఎటువంటి విపత్తులు కలిగిన ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని తెలియజేయడం జరిగింది. విద్యుత్ లైన్ల వద్ద, సబ్స్టేషన్ల వద్ద, ట్రాన్స్ఫర్మర్ వద్ద జాగ్రత్తగా సిబ్బంది మరమ్మత్తులు చేయాలని విద్యుత్ ప్రమాద సూచికలు ఏర్పాటు చేయాలని విద్యుత్ పరికరాలు, తెగి పడిపోయిన వైర్లు , స్తంభాలు నీటిలో కనిపిస్తే కిందిస్థాయి సిబ్బంది ఏఈకి సమాచారం అందించాలని తరువాత మరమ్మత్తులు చేయాలన్నారు. సిబ్బంది ప్రజలకు ఎప్పటికప్పుడు చేరువులో ఉండాలని తక్షణమే స్పందించాలని విద్యుత్ శాఖకు ఎటువంటి చెడ్డ పేరు రాకూడదని ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఈ సమావేశంలో విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీరు ఉదయ్ కుమార్, ఒంటిమిట్ట లైన్మెన్ జనార్దన్ రెడ్డి, మాధవరం లైన్మెన్ నాగ మునయ్య, లైన్మెన్ ఎరికల్ రెడ్డి తదితర సిబ్బంది ఉన్నారు.

## ఘనంగా సప్పలమ్మకు బోనాలు

**చిన్నమండెం అక్టోబర్ 23 ప్రభాతవార్త:**



మండలంలోని చిన్నమండెం గ్రామం బలజపల్లెలో వెలసిన సొప్పలమ్మ దేవతకు ఆ గ్రామస్థులు గురువారం రాత్రి ఘనంగా బోనాలు సమర్పించారు. ప్రతి సంవత్సరం దీపావళి పండుగ వెళ్లిన తరువా త వచ్చే గురువారం ఈ బోనాలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఈ బోనాలను మగవారు మాత్రమే జరుపుకుంటారు. ఈ సందర్బంగా గ్రామంలో ఈ పండుగ ను అత్యంత ఘనంగా జరుపుకుంటారు.ఈ సందర్భంగా బాణసంచాలు కాలుస్తూ,డప్పు వాయిద్యాలు వాయిస్తూ మెరవనిగా గ్రామ సమీపంలో ఉన్న ఆలయానికి చేరుకుని అమ్మవారిని రంగురంగుల పుష్పాలతో అలంకరించి పూజలు నిర్వహించారు. అనంతరం కోళ్లను బలులు బదులిచ్చి భక్తితో మొక్కుకుంటారు.ఇలా చేయడం వలన గ్రామంలో ఎలాంటి సమస్యలు, అనారోగ్యం లేకుండా అమ్మవారు కాపాడుతారని ఆ గ్రామస్థులకు ఆకాడ విశ్వాసం.

## సపలమ్మను దర్శించుకున్న సుగవాసి



**చిన్నమండం అక్టోబర్ 23 ప్రబాత వార్త:**

గురువారం చిన్నమండం మండల కేంద్రంలోని బలిజపల్లెలో దశాబ్దాల చరిత్ర కలిగిన సపలమ్మ గ్రామదేవత దగ్గర జరిగే కోళ్ల దేవర మహోత్సవ కార్యక్రమానికి గ్రామ పెద్దలు ఆహ్వానం మేరకు రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు రాయచోటి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు సుగవాసి ప్రసాద్ బాబు హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

## ఘనంగా స్పటిక లింగ చర ప్రతిష్ఠా మహోత్సవం



**ప్రొద్దుటూరు అర్బన్, అక్టోబర్ 23 ప్రభాతవార్త :**

స్థానిక మెయిన్ బజార్ లోని శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి దేవి ఆలయంలో స్పటిక లింగ చర ప్రతిష్ఠా మహోత్సవం ఘనంగా నిర్వహించారు. వేకువ జామున గణపతి పూజ, మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, యంత్రార్చన, 121 కలశాల పూజా ద్రవ్యాలతో అభిషేకం, గణపతి, నవగ్రహ, రుద్ర హోమాలు నిర్వహించి పూర్ణాహుతి సమర్పించారు. అదేవిధంగా ఆలయ మూలవిరాట్టు వాసవీ మాతకు ప్రత్యేక అలంకరణ, అభిషేకాలు, పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సభ అధ్యక్షుడు బుశెట్టి రామ్మోహన్ రావు మాట్లాడుతూ పూణే నుండి తీసుకుని వచ్చిన స్పటిక లింగానికి కార్తీక మాసం అంతా భక్తులు అభిషేకం కల్పించే వీలు కల్పించామని వివరించారు. ఉదయం 11 గంటల వరకు అభిషేకాలు నిర్వహించి, సాయంత్రం గర్భగుడిలో భక్తుల సందర్శనార్థం ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్య వైశ్యసభ కార్యదర్శి మురికి నాగేశ్వరరావు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ రెడ్డయ్య ప్రమాణస్వీకారం



**లక్కిరెడ్డిపల్లి : అక్టోబర్ 23 ప్రభాత వార్త**

లక్కిరెడ్డిపల్లి కి చెందిన ఎర్రగోళ్ల రెడ్డయ్య ఏపీ ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ గా గురువారం విజయవాడలో ప్రమాణ స్వీకారం చేపట్టారు. అటవీ శాఖ కార్పొరేషన్ చైర్మన్ సుజయ్ కృష్ణ రంగారావు ప్రమాణ స్వీకారం లో పాల్గొని ఆయనకు సన్మానం చేశారు. అనంతరం లక్కిరెడ్డి పల్లెకు చెందిన టిడిపి నాయకులు ఎర్రగోల రెడ్డయ్యను గజమాలతో సన్మానం చేశారు. ఈ సందర్భంగా రెడ్డయ్య యాదవ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , విద్యా శాఖా మంత్రి నారా లోకేష్, మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి , మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డి లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమానికి మాజీ డిసిసిబి డైరెక్టర్ పోలిరెడ్డి సుబ్బారెడ్డి, మండల మైనారిటీ నాయకులు అరీఫ్, యాదవ సంఘం నాయకులు బడుగు వాసుదేవుడు, సుధాకర్ యాదవ్, దేవప్రకాశరెడ్డి, నసరుద్దీన్, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## చెరువును తలపిస్తూ రహదారి

### తీవ్ర ఇబ్బందులకు గురవుతున్న ప్రయాణికులు



**రామసముద్రసం, అక్టోబర్ 23 ప్రభాతవార్త**

రామసముద్రం మండలం చెంబకూరు గ్రామ సమీపంలోని మూడురోడ్లు కూడలి నుండి చెంబకూరు కేంద్రం వరకు రహదారి మొత్తం గుంతలతో, బురదమయమై చెరువును తలపిస్తూ వాహనదారులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తుంది. వర్షాల కారణంగా పరిస్థితి మరింత దారుణంగా మారింది. నిధులు మంజూరైన మరమ్మత్తులు చేపట్టక, నిమ్మకు నీరెత్తినట్లు సంబందిత శాఖ వారు వ్యవహరించడంతో ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని వాహనదారులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రహదారి మరమ్మతులు తక్షణమే చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

## జీవన ప్రమాణాలను మెరుగుపరుచుకోవాలి




**బద్వేలు, అక్టోబర్ 23, ప్రభాతవార్త**

బిజముల వీరారెడ్డి డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం 1వ యూనిట్ తరపున దత్తత గ్రామమైన చిన్నకేశంపల్లెలో గురువారం 2 వ రోజు స్పెషల్ క్యాంపు ఏర్పాటు చేశారు. జాతీయ సేవా పథకంలోని 45 మంది వాలంటీర్లతో గ్రామంలో ప్రతి ఇంటికి సామాజిక, ఆర్థిక, విద్యా,ఉద్యోగ అవకాశలపై అవగాహన కల్పించడం జరిగిందనీ యూనిట్ సమన్వయకర్త డా. దొరస్వామి నాయక్ తెలిపారు. గృహ వినియోగంలో విద్య మరియు ఉపాధి, ఆర్థిక అంశాలపై ప్రజలందరూ అవగాహన కలిగి ఉండాలని, సామాజిక రంగంలో అసమానతలు తొలగించేందుకు, ఆర్థిక స్వావలంబన సాధించేందుకు గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలందరూ సంపూర్ణ అక్షరాస్యత సాధించి, ఉపాధి అవకాశాలు మెరుగుపరచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులు, వాలంటీర్లు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## హోంగార్డు కుటుంబానికి ఆర్థిక చేయూత



**మదనపల్లిక్రైమ్, అక్టోబర్ 23 ప్రభాతవార్త.**

విధి నిర్వహణకు వెళుతూ రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన హోంగార్డ్ బి. ఈశ్వర్ నాయక్ కుటుంబానికి మదనపల్లి సబ్ డివిజన్ పరిధిలోని పోలీసు సిబ్బంది మానవత్వంతో ఆర్థిక సాయం అందజేశారు. తోటి సిబ్బంది స్వచ్ఛందంగా రూ. 50000 లు ఆర్థిక సహాయాన్ని సేకరించి డీఎస్పీ ద్వారా ఈశ్వర నాయక్ కుటుంబ సభ్యులకు అందజేశారు. హోంగార్డు ఈశ్వర్ నాయక్ విధులకు వెళుతుండగా ముదివేడు క్రాస్ వద్ద సిమెంట్ లారీ ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందిన విషయం తెలిసింది. ఈ నేపథ్యంలో మృతుని భార్య లక్ష్మిబాయి, కుమారుడు హర్షవర్ధన్ ను డీఎస్పీ కార్యాలయానికి పిలిపించి, డిఎస్పీ ఎస్. మహేంద్ర ద్వారా చెక్కును వారికి అందించారు. ఈ సందర్భంగా, తమ సహచరుడి కుటుంబానికి ఆపన్నహస్తం అందించిన పోలీసుల దయార్ధ హృదయాన్ని డిఎస్పీ అభినందించారు. కార్యక్రమంలో సిఐ సత్యనారాయణ, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రవేటీకరణను ఆపాలి

**పులివెందుల అక్టోబర్ 23 ప్రభాత వార్త :**

పబ్లిక్, ప్రవేట్, భాగస్వామ్యం పిపిపి పేరుతో ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను ఆపాలని, పిపిపి విధానంతో బడుగు, బలహీన, వర్గాల పేద వర్గాల విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేయొద్దని ఎన్డీఏ కూటమి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ గురువారం బహుజన సమాజ్ పార్టీ కడప జిల్లా అధ్యక్షులు సాగిలి గుర్రప్ప ఆర్డీఓ చిన్నయ్యకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బహుజన సమాజ్ పార్టీ కడప జిల్లా అధ్యక్షులు సగిలి గురప్ప రాష్ట్ర కార్యదర్శ ఓబయ్య సత్యసాయి జిల్లా కార్యదర్శి రాంప్రసాద్ కడప జిల్లా ఇన్చార్జి బాలచంద్రలు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి పులివెందుల, మార్కాపురం ఆదోని, మదనపల్లి, నర్సీపట్నం, అమలాపురం, పాలకొల్లు, బాపట్ల, పెనుగొండ, పార్వతీపురం,10 ప్రభుత్వ మెడికల్ కళాశాలలను కూటమి ప్రభుత్వం పిపిపి పేరుతో ప్రైవేటికరణ చేసి రాష్ట్రంలోని బడా కార్పొరేట్ శక్తులకు అప్పజెప్పే కుట్రలో భాగంగా వైద్య విద్యను నిర్వీర్యం చేస్తూ, జీవో నెంబర్ 590 తీసుకొచ్చి బడుగు, బలహీన పేద వర్గాలకు చెందిన విద్యార్థులకు వైద్య విద్య దూరం చేస్తున్నారని ఆవేదనను వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం నుండి వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి ప్యాకేజి పద్దు కింద, కేంద్ర ప్రాయోజిత పథకం కింద రాష్ట్ర ప్రభుత్వం నిధులు సాధించకుండా, రాష్ట్ర ఖజానా ఖాళీగా ఉందని నెపంతో పిపిపి విధానంతో రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి 10 మెడికల్ కళాశాలలను పూర్తి చేసి అందుబాటులోకి తెస్తామని మాయ మాటలు చెబుతూ, వైద్య విద్యను కార్పొరేట్ కబంద హస్తాలకు అప్పగించే ప్రయత్నం చేస్తున్నారన్నారు. దీని ద్వారా ప్రజా ఆరోగ్యం కూడా అస్తవ్యస్తంగా మారుతుందని వారు విచారణ వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఎన్డీఏ రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచించి జీవో నెంబర్ 590 ను రద్దు చేసి, ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ ఆలోచనను ఉపసంహరిం చుకొని, పూర్తిస్థాయిలో ప్రభుత్వ విధానంలో మెడికల్ కళాశాలల నిర్మాణాలను పూర్తి చేసి, కొనసాగించాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.లేని యెడల బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనలను తీవ్రస్థాయిలోకి తీసుకెళ్తామన్నారు.ఈ కార్యక్రమంలో కడప జిల్లా ప్రధాన కార్యదర్శి బేబీ జిల్లా కార్యదర్శి రవి ప్రొద్దుటూరు అసెంబ్లీ అధ్యక్షులు కిరణ్ బద్వేల్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి కిరణ్ కుమార్ కడప అసెంబ్లీ అధ్యక్షుడు ఓబులేష్ కదిరి అసెంబ్లీ అధ్యక్షులు ఆదినారాయణ సాంబశివ గంగాధర్ ముత్తన్న కడప జిల్లా నాయకులు గంగన్న సుబ్బరాయుడు పుష్పరాజ్ పెద్ద ఎత్తున బహుజన సమాజ్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.


ఆర్డీవో కు వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

# నియోజకవర్గంలో రైతులకు, విద్యార్థులకు, సౌకర్యాలు కల్పించాలి

**మైదుకూరు, అక్టోబర్ 23, ప్రభాతవార్త:**

మైదుకూరు మండల ప్రాంతంలో చాలా కాలం నుండి రైతులు ఉల్లి పంటలో ఎంతో ప్రాముఖ్యతతో పాటు వ్యాపారస్తులు అధిక సంఖ్యలో ఇక్కడికి రావడం కొనుగోలుతో పాటు ఇక్కడ నుండి దూరప్రాంతాలకు తీసుకెళ్లేవారు. ఇంత ప్రాముఖ్యత ఉన్న మైదుకూరు నియోజకవర్గం లో ఉల్లి పంట కాకుండా కేసీ కెనాల్, కుందూ నది, ఎస్ ఆర్ 1, ఎస్ ఆర్ 2, బ్రహ్మంగారి సాగర్ ప్రాంతం రైతులు అధిక సంఖ్యలో వ్యవసాయ మీద ఆధారపడి జీవిస్తున్నారు. ఇప్పటికైనా గతంలో ఉన్న సీనియర్ రాజకీయ నాయకులు, ఈ ప్రాంతంలో నివసిస్తున్న రైతుల కోసం గిడ్డంగులు, రైతులకు అనువైన పంటలను ఆరబోసుకోవడానికి స్థలాలు, పంటను దాచుకొని రేటు వచ్చినప్పుడు అమ్ముకోవడానికి వీలు కల్పించడానికి సరైన సౌకర్యాలు లేవు, వ్యవసాయ మీద ఆధారపడి జీవనం సాగించే రైతు బిడ్డలకు దూరప్రాంతాలకు పోయి చదివించు కోవడానికి కూడా అతి కష్టం అలాంటిది విద్యావ్యవస్థలు కూడా ఐదు మండలాలకు కాకుండా రాయలసీమకు మైదుకూరు ఎంతో ప్రాముఖ్యత ఉన్న సెంటర్ అంతేకాకుండా 24 గంటలు ప్రయాణం చేసి వచ్చిన రవాణా సౌకర్యం ప్రజలకు అందుబాటులో ఉంది. అయినా ఎందుకో మైదుకూరు మీద అభివృద్ధి విషయంలో వెనుకబడిపోయాం. గతాన్ని గుర్తు తెచ్చుకోవడానికి కన్నా జరగబోవు విషయాలను ఇప్పటికైనా నాయకులు రైతులు, ప్రజలు, విద్యార్థులపై ఆలోచనలు చేసి సరైన సౌకర్యాలు అభివృద్ధి వైపు ఆలోచనలు చేసి నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో నడిపించాలని ప్రజలు కోరుకుంటున్నారు. రైతులకు పంటలు పండించిన వాటికి మార్కెట్ కెళ్ళి అమ్ముకోవడానికి సౌకర్యాలు కల్పించాలని, పంట ఆరబోసుకోవడానికి సరైన స్థలాన్ని ఏర్పరిచి భద్ర పరచుకోవడానికి గిడ్డంగులు ఏర్పాటు చేయాలని రైతులు వేడుకుంటున్నారు. ఈ మధ్యకాలంలో రైతులు సరైన కళాలు, స్థలాలు లేక రోడ్లపై పంటలు ఆరబోసుకొని వర్షాలు వస్తే ఇబ్బందులు పడుతూ అధిక వర్షాలతో రోడ్డుపై నిద్రాహారాలు లేకుండా వారి బాధలు ప్రతి ఒక్కరు చూస్తూనే ఉన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు స్పందించి నా యకులు ఆచరణలో పెట్టి సౌకర్యాలు కల్పిస్తే గతంలో నాయకులు చేసిన పొరపాట్లు జరగకుండా ఇప్పుడున్న ప్రభుత్వం సౌకర్యాలు కల్పించి ఆదుకోవాలని నియోజకవర్గ వాసులు ఆశిస్తున్నారు.


